VEGA
JEWELLERS
దివిలోనైనా... భువిలోనైనా.. వేగ తోడుంటే
వివాహం వైభోగం అవుతుంది.
ఆంధ్రప్రదేశ్ | తెలంగాణ | USA
follow us vegajewellers


# కలం కౌంటర్

KALAM COUNTER TELUGU DAILY

తెలుగు దినపత్రిక


సంపుటి : 9 సంచిక : 211

పేజీలు : 4 వెల రూ.4/-

Circulated by : Krishna, Guntur, Prakasam, Nellore, West Godavari, Khammam, Hyderabad, Chittor

శనివారం 3 జనవరి 2026


## దేశంలో పెట్టుబడులకు అత్యుత్తమ గమ్యస్థానంగా ఆంధ్రప్రదేశ్




**అమరావతి,కలంకౌంటర్ :** 2025–26 ఆర్థిక సంవత్సరంలో 9 నెలల కాలంలో దేశంలోకి వచ్చిన పెట్టుబడుల్లో 25.3 శాతం ఆకర్షించి అగ్రస్థానంలో ఏపీ ఈ ఆర్థిక సంవత్సరంలో మొదటి మూడు త్రైమాసికాలకు గానూ పెట్టుబడుల్లో గరిష్ట వాటాను కైవసం చేసుకున్న ఆంధ్రప్రదేశ్ బ్యాంక్ ఆఫ్ బరోడా విడుదల చేసిన నివేదికలో అన్ని రా(ష్ట్రాల కంటే ముందంజలో నిలిచిన ఏపీ ఒడిశా 13.1 , మహారాష్ట్ర 12.8 వాటాను దక్కించుకున్నట్టు వెల్లడించిన బ్యాంక్ ఆఫ్ బరోడా నివేదిక దేశంలోని మొత్తం ప్రతిపాదిత పెట్టుబడుల్లో 51.2 శాతం మేర ఆంధ్రప్రదేశ్, ఒడిశా, మహారాష్ట్రలే ఆకర్షించిట్టు నివేదికలో వెల్లడి పొరుగు రాష్ట్రం తెలంగాణా 9.5 శాతం పెట్టుబడులతో తదుపరి స్థానంలో ఉన్నట్టు తేల్చిన బ్యాంక్ ఆఫ్ బరోడా నివేదిక మొత్తం 26 లక్షల కోట్ల పెట్టుబడులకు గానూ అత్యధికంగా 22 శాతం ఇంధన రంగం, 21 శాతం రసాయన పరిశ్రమలు, 17 శాతం మెటల్ ఉత్పత్తులు, 10 శాతం ఐటీ రంగంలో వచ్చినట్టు నివేదికలో స్పష్టం



## ఫోర్బ్స్ ఇండియా నివేదికపై స్పందించిన మంత్రి నారా లోకేశ్

- ఇదే స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ అంటూ ట్వీట్
- దేశంలో పెట్టుబడుల ఆకర్షణలో ఏపీకి అగ్రస్థానం
- తర్వాతి స్థానాల్లో ఒడిశా, మహారాష్ట్ర ఉన్నాయని తెలిపిన ఫోర్బ్స్

- 2లో

## పల్లెపండగ 2.0లో అభివృద్ధి పనులకు రూ. 6,700కోట్లు

- గ్రామాల్లో 8వేల కిలోమీటర్ల రహదారులు ● 25వేల మినీ గోకులాలు....58 కిలోమీటర్ల మ్యాజిక్ డ్రైయిన్లు
- రూ.1,005 కోట్లతో గిరిజన గ్రామాలకు రహదారులు: ఉప ముఖ్యమంత్రి పవన్కల్యాణ్ వెల్లడి



**అమరావతి,కలంకౌంటర్ :** పల్లెపండగ 1.0 ద్వారా గ్రామాల్లో 4,300 కిలోమీటర్ల రహదారుల పనులు పూర్తిచేశామని ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ తెలిపారు. 22,500 మినీ గోకులాలు, 15 వేలకు పైగా నీటితొట్టెలు, లక్షకు పైగా నీటికుంటల పనులు చేపట్టామని ఆయన వివరించారు. పల్లెపండగ 2.0లో రూ.6,700 కోట్లతో 53,382 అభివృద్ధి పనులు చేపడుతున్నామని పేర్కొన్నారు. 8వేల కిలోమీటర్ల మేర రోడ్లు, మరో 25వేల మినీ గోకులాలు, 58 కిలోమీటర్ల మ్యాజిక్ డ్రెయిన్లు నిర్మించనున్నామని ఉప ముఖ్యమంత్రి తెలిపారు. సాస్కి పథకం ద్వారా కేంద్రప్రభుత్వం రూ.2వేల కోట్ల నిధులు సమకూర్చిందని గురువారం ఒక ప్రకటనలో ఆయన వివరించారు. "పీఎం జన్మాన్, ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో పాటు రాష్ట్రప్రభుత్వ సహకారంతో 635 గిరిజన గ్రామాలను అనుసంధానిస్తూ రూ.1,005 కోట్లతో 1,069 కిలోమీటర్ల రహదారుల నిర్మాణానికి శ్రీకారం చుట్టాం. అడవితల్లి బాటతో కొండలపై ఉన్న గిరిజన గ్రామాలకు రోడ్లు వచ్చాయి. గత ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిన జలజీవన్ మిషన్ కార్యక్రమం ద్వారా చిత్తూరు, ప్రకాశం, పల్నాడు, ఉమ్మడి ఉభయగోదావరి జిల్లాల్లో రూ.7,910 కోట్లతో ఐదు ప్రాజెక్టుల పనులు చేపట్టాం. 2027 నాటికి వీటిని పూర్తిచేయాలన్నది లక్ష్యం. వచ్చే 30 ఏళ్లలో 1.20 కోట్ల మందికి దాహార్తి తీర్చాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. జలజీవన్ మిషన్కు పొట్టి శ్రీరాములు పేరిట అమరజీవి జలధారగా నామకరణం చేశాం" అని ఉప ముఖ్యమంత్రి తెలిపారు.

**ఎకో, టెంపుల్ పర్యాటకం అభివృద్ధికి చర్యలు..** ఏడు జిల్లాల్లో ఉన్న 28 స్వచ్ఛరథాల సంఖ్యను మరింత పెంచనున్నాం. వీటిద్వారా ఇప్పటివరకు 2 లక్షల కిలోలకు పైగా పొడివ్యర్థాలు సేకరించాం. గతంలో ఎన్నడూ లేని విధంగా పంచాయతీలకు స్వయం ప్రతిపత్తితో పాటు పదివేల మంది ఉద్యోగులకు పదోన్నతులు కల్పించాం. 77 డీడీవో కార్యాలయాలు ప్రారంభించాం. రికార్డుస్థాయిలో ఉద్యోగులు, ప్రజాప్రతినిధులకు శిక్షణ ఇప్పించి దేశంలో నంబర్ వన్ స్థానంలో నిలిచాం. గ్రామీణాభివృద్ధి, అటవీ, పర్యాటక, దేవాదాయశాఖల సమన్వయంతో ఎకో, టెంపుల్ టూరిజం అభివృద్ధికి చర్యలు చేపడుతున్నాం.తెలంగాణలోని కొండగట్టు ఆంజనేయస్వామి ఆలయఅభివృద్ధిలో భాగంగా తితిదే సహకారంతో రూ.35.19కోట్లతో దీక్షవిరమణ మండపం, 96 గదుల సత్రంనిర్మాణాలకు ఈ నెల 3న శంకుస్థాపన చేయనున్నాం"అని పవన్ కల్యాణ్ వివరించారు.

## అమరావతి నిర్మాణ పనుల్లో మరో కీలక అడుగు.. పంపింగ్ స్టేషన్-2 పనులకు టెండర్ల ఖరారు!

- ఉండవల్లి వద్ద పంపింగ్ స్టేషన్-2 నిర్మాణం
- మేఘా ఇంజినీరింగ్ అండ్ ఇన్‌ఫ్రాకు నిర్మాణ పనుల అప్పగింత
- రాజధాని ప్రాంతంలో నీటి ముంపు ఏర్పడకుండా ఉండటమే ప్రాజెక్టు లక్ష్యం



**అమరావతి,కలంకౌంటర్ :** ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతిలో వరద సమస్యకు శాశ్వత పరిష్కారం దిశగా రాష్ట్ర ప్రభుత్వం మరో కీలక అడుగు వేసింది. రాజధాని ప్రాంతంలో భారీ వర్షాలు కురిసినప్పుడు, నీరు నిల్వలు ఏర్పడకుండా ఉండేందుకు చేపడుతున్న వరద నియంత్రణ చర్యల్లో భాగంగా, ఉండవల్లి గ్రామం వద్ద 'పంపింగ్ స్టేషన్–2' నిర్మాణానికి టెండర్లను ప్రభుత్వం ఖరారు చేసింది. అమరావతి డెవలప్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ (ADCL) ఆధ్వర్యంలో చేపట్టనున్న ఈ ప్రాజెక్టును జోన్–8 పరిధిలో నిర్మించనున్నారు. ఈ పంపింగ్ స్టేషన్ ద్వారా వరదల సమయంలో సుమారు 8,400 క్యూసెక్కుల నీటిని కృష్ణా నదిలోకి పంపించేలా డిజైన్ చేశారు. వర్షాకాలంలో రాజధాని ప్రాంతంలో నీటి ముంపు ఏర్పడకుండా ముందస్తు రక్షణ కల్పించడమే ఈ ప్రాజెక్టు ప్రధాన లక్ష్యం.



## ఏపీ, తెలంగాణ మధ్య నీటి పంచాయితీల కోసం ప్రత్యేక కమిటీ

- ఏపీ, తెలంగాణ మధ్య నదీ జలాల వివాదాల పరిష్కారానికి కేంద్రం కమిటీ
- సీడబ్ల్యూసీ చైర్మన్ నేతృత్వంలో పనిచేయనున్న నిపుణుల బృందం
- కృష్ణా జల వివాదాల ట్రైబ్యునల్-2 గడువును పొడిగించిన కేంద్రం
- పెండింగ్ ప్రాజెక్టులు, నీటి పంపిణీపై కమిటీ సమగ్ర అధ్యయనం


- 4లో

## రాజముద్రతో కూడిన పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీ సక్రంగా జరిగేలా చూడండి:సిఎస్



**అమరావతి,కలంకౌంటర్ :** రాష్ట్రంలో రెవెన్యూ సంబంధిత సమస్యలను వీలైనంత వరకూ తగ్గించే లక్ష్యంతో ప్రభుత్వం రీసర్వే పూర్తయిన గ్రామాల్లో ఈనెల 2 నుండి 9 వరకూ రాజముద్రతో కూడిన కొత్త పట్టాదారు పాస్ పుస్తకాలను పంపిణీ చేస్తున్నందున ఆ పంపిణీ కార్యక్రమం సక్రమంగా జరిగేలా జిల్లా కలక్టర్లు స్వయంగా పర్యవేక్షించాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ కలక్టర్లను ఆదేశించారు.రైల్వే అండర్ బ్రిడ్జిలు,రైల్వే ఓవర్ బ్రిడ్జిలు,రైల్వేకు సంబంధించి పెండింగ్ భూసేకరణ కేసులకు సంబంధించిన అంశాలు,పట్టాదారు పాస్ పుస్తకాలు పంపిణి,పాజిటివ్ పబ్లిక్ పెరసెప్షన్,డాక్యుమెంట్ అప్లోడ్ ఏజెంట్ అంశాలపై శుక్రవారం రాష్ట్ర సచివాలయం నుండి జిల్లా కలెక్టర్లతో వీడియో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా సిఎస్ మాట్లాడుతూ పాత పట్టాదార్ పాస్ పుస్తకాల స్థానే రాజముద్రతో కూడిన కొత్త పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీని చేపట్టడం జరిగిందని ఏడాది పాటు ప్రతినెలా ఈపాస్ పుస్తకాల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించి భూమి ఉన్న ప్రతి రైతుకూ ఈకొత్త పట్టాదారు పాస్ పుస్తకాలను అందించడం జరుగుతుందని తెలిపారు.కావున జిల్లా కలక్టర్లు ఈపాస్ పుస్తకాల పంపిణీని స్వయంగా పరిశీలించాలని స్థానిక ప్రజా ప్రతినిధుల సమక్షంలో పంపిణీ జరిగేలా చూడాలని ఆదేశించారు.ఇప్పటికే రెవెన్యూ శాఖ ద్వారా జిల్లాలకు తగిన ఆదేశాలు జారీ చేయడం జరిగిందని అన్నారు.ముఖ్యమంత్రి వర్యులు కూడా జిల్లాల్లో పట్టాదార్ పాస్ పుస్తకాల పంపిణీ కార్యక్రమంలో పాల్గొనున్నారని సిఎస్ పేర్కొన్నారు. అనంతరం వివిధ రైల్వే ప్రాజెక్టులు,రైల్వే లెవెల్ క్రాసింగ్స్ స్థానే నిర్మించే ఆర్ ఓబిలు,ఆర్ యుబిలకు భూసేకరణను వేగవంతం చేయాలని కలెక్టర్లను సిఎస్ విజయానంద్ ఆదేశించారు. దశల వారీగా అన్ని రైల్వే లెవెల్ క్రాసింగ్ లను తొలగించి వాటి స్థాన్ రైల్వే ఓవర్ బ్రిడ్జిలు లేదా రైలేవే అండర్ బ్రిడ్జిల ఏర్పాటుకు కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకోనున్నందున అవసరమైన ఆర్ఓబి,ఆర్ యుబిల నిర్మాణానికి కృషి చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ సమావేశానికి వర్చువల్ గా పాల్గొన్న రెవెన్యూ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జి.సాయి ప్రసాద్ పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీ గురించి మాట్లాడుతూ రాష్ట్రంలో రీసర్వే పూర్తయిన గ్రామాల్లో రాజముద్రతో కూడిన కొత్త పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీకి సంబంధించి ఇప్పటికే 23 లక్షల పాస్ పుస్తకాలను ముద్రించి శుక్రవారం నుండి పంపిణీని మొదలు పెట్టడం జరిగిందన్నారు.రాష్ట్రంలో ఈఏడాది చివరి నాటికి రీసర్వే ప్రక్రియను పూర్తి చేయాలనే లక్ష్యంతో ప్రభుత్వం పని చేస్తోందని రీసర్వే పూర్తయిన గ్రామాల్లోని రైతులందరికీ కొత్త పట్టాదారు పాస్ పుస్తకాలను అందించడం జరుగుతుందని ఈప్రక్రియ ప్రతినెలా కొనసాగుతుందని తెలిపారు.రైతుల వద్ద ఉన్న పాత పట్టాదారు

- 2లో




RASRIN®
TRUSTED MORE THAN 23 YEARS
10 MINUTES TO CLEAR CLOGS
NO MORE DRAIN CLOGS
250ml A Product From RASRIN Heavy Duty DRAIN CLEANER
SHOP NOW
www.rasrin.com
blinkit Flipkart

# ఎస్పీ కి శుభాకాంక్షలు



**తిరుపతి,కలంకౌంటర్ :** తిరుపతి జిల్లా ఎస్పీ సుబ్బారాయుడు కి మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియచేసిన ఆంధ్రప్రదేశ్ సి పి ఎస్ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు చీర్ల కిరణ్, తిరుపతి జిల్లా అధ్యక్షులు వంకీపురం పవన్, సభ్యులు ఈశ్వర్ నాయక్ తదితరులు.

# ఎమ్మెల్యే కు శుభాకాంక్షలు తెలిపిన ఆలయ డిప్యూటీ కమిషనర్



**మోపిదేవి,కలంకౌంటర్ :** మోపిదేవి నూతన సంవత్సరం సందర్భంగా అవనిగడ్డ శాసనసభ్యులు మండలి బుద్ధ ప్రసాద్ ని మరియు యువ నాయకులు మండలి వెంకట్రామ్ (రాజా) ను శుక్రవారం అవనిగడ్డ గాంధీ క్షేత్రం నందు శాసనసభ్యుని కార్యాలయం లో కలిసి వేద ఆశీర్వచనం అందించిన వేద పండితులు ,ఆలయ అర్చకులు స్వామివారి ప్రసాదములను అందించిన ఆలయ డిప్యూటీ కమిషనర్ మరియు కార్యనిర్వాహణ అధికారి దాసరి శ్రీరామ వరప్రసాదరావు శుభాకాంక్షలు తెలిపిన వారిలో ఆలయ ప్రధాన అర్చకులు బుద్దు పవన్ కుమార్ శర్మ , ఆలయ సూపర్నెంట్, అచ్యుత మధుసూదన్ రావు, ఆలయ గణపాటి నవుడూరి విశ్వనాథ సుబ్రహ్మణ్యేశ్వర శర్మ, దేవస్థానం అధికారులు పాల్గొన్నారు.

# 4వ తేది ఎమ్మెల్యే ఇంటూరి ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం



**కందుకూరు, కలంకౌంటర్ :** కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో జనవరి 4వ తేదీ ఆదివారం కందుకూరు పట్టణంలో ఉచిత మెగా కంటి వైద్య శిబిరం నిర్వహించబడు తుందని ఎమ్మెల్యే కార్యాలయం ఒక ప్రకటనలో తెలిపారు. కందుకూరు పట్టణంలోని ప్రభుత్వ బాలుర హైస్కూల్ ఆవరణలో ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు ఉచిత కంటి వైద్య శిబిరం జరుగుతుంది. ప్రముఖ కంటి హాస్పిటల్.... గుంటూరు పెదకాకాని శంకర నేత్రాలయ ఆధ్వర్యంలో... డాక్టర్లు ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించి మందులు అందజేస్తారు. కంటి ఆపరేషన్లు అవసరమైన వారిని, పెదకాకాని ఆసుపత్రికి తీసుకువెళ్లి కంటి ఆపరేషన్లు ఉచితంగా చేయిస్తారు. కావున కంటి జబ్బులతో బాధపడేవారు ఈ వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# రాజముద్రతో కూడిన పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీ సక్రంగా జరిగేలా చూడండి:సిఎస్



(మొదటిపేజీ తరువాయి)

పాస్ పుస్తకాలను తీసుకుని కొత్త పాస్ పుస్తకాలను పంపిణీ చేయాలని పాత పుస్తకాలను ఏవిధంగా మనుగడలో లేకుండా చేయాలనే దానిపై ప్రత్యేకంగా ఆదేశాలు జారీ చేస్తామని సాయి ప్రసాద్ కలక్టర్లకు స్పష్టం చేశారు.కావున కలక్టర్లు పాస్ పుస్తకాల పంపిణీని స్వయంగా పర్యవేక్షిచాలని జెసిలకు దీనిలో పూర్తి బాధ్యత అప్పగించాలని ఆదేశించారు.నీటి పన్ను వసూలుకు సంబంధించి రైతుల నుండి బలవతంపు వసూలుకు పాల్పడకుండా వారిని ఒప్పించి సక్రమంగా వసూలు జరిగేలా చూడాలన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి యం.టి.కృష్ణబాబు మాట్లాడుతూ దేశవ్యాప్తంగా రైల్వే లెవెల్ క్రాసింగులను(రాజ౦ం)తొలగించి వాటి స్థానే రైల్వే ఓవర్ బ్రిడ్జి లు లేదా రైల్వే అండర్ బ్రిడ్జిలను నిర్మించాలని ప్రధానమంత్రి నరేంద్ర మోడి నిర్ణయించారని చెప్పారు.రా(ష్టానికి అవసరమైన చోట్ల రైల్వే ఓవర్ బ్రిడ్జిలు,రైల్వే అండర్ బ్రిడ్జిలు మంజూరు చేయించు కునేందుకు ఇదొక మంచి సదావకాశమని అన్నారు.రాష్ట్రంలో ఇంకా 766 రైల్వే లెవెల్ క్రాసింగ్స్ ఉండగా వాటిలో ఆర్ అండ్ బి రహదారులపై 329, పంచాయితీ రాజ్ రోడ్ల వెంబడి 319 ఉండగా మిగతావి ఇతర రహదారులపై ఉన్నాయన్నారు.ఇప్పటికే 363 ఆర్ఓబి,ఆర్ యుబిలు మంజూరు కాగా మరో 403 మంజూరు కావాల్సి ఉందని తెలిపారు. ఈ వీడియో సమావేశంలో ఐటి శాఖ కార్యదర్శి కె.భాస్కర్,ఆర్టీజిఎస్ సిఇఓ ప్రఖర్ జైన్, డైరెక్టర్ ఐఅండ్పిఆర్ కె.ఎస్.విశ్వనాధన్ పాల్గొన్నారు.అలాగే వర్చువల్ గా వివిధ జిల్లాల కలెక్టర్లు,రైల్వేకు సంబంధించిన ఇంజనీర్లు పాల్గొన్నారు.

# 'రాజముద్ర'తో రైతుల హక్కుల పరిరక్షణ

● రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత ● రైతుల సంక్షేమమే లక్ష్యంగా కూటమి పాలన ● అధికారంలోకి రాగానే చీకటి చట్టం ల్యాండ్ టైటిల్ యాక్ట్ రద్దు చేశాం ● పాస్ బుక్ లపై రాజముద్రతో రైతులకు ఎంతో మేలు ● జగన్ ప్రచార యావతో రైతులు, భూ యజమానులు ఇబ్బందుల పాలు ● జగన్ అంటేనే కుంభకోణాలు ● రెవెన్యూ సమస్యలకు తక్షణ పరిష్కారాలే లక్ష్యం : మంత్రి సవిత ● నాగినాయన చెరువులో నూతన పాస్ బుక్ లు పంపిణీ చేసిన మంత్రి సవిత







**సోమందేపల్లి/శ్రీసత్యసాయి,కలంకౌంటర్ :** పట్టాదారు పాస్ బుక్ లపై రాజముద్ర వేసి రైతుల హక్కులు పరిరక్షించామని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత స్పష్టం చేశారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు అధికారంలోకి రాగానే జగన్ తీసుకొచ్చిన చీకటి చట్టం ల్యాండ్ టైటిల్ యాక్ట్ ను రద్దు చేశామన్నారు. ప్రచార యావతో పాస్ బుక్ లపైనా, సర్వే రాళ్లపైనా జగన్ రెడ్డి తన బొమ్మను వేసుకుని రైతులను తీవ్ర ఇబ్బందులకు గురి చేశారన్నారు. కుంభకోణాలంటేనే జగన్ అని తీవ్రంగా మండిపడ్డారు. సోమందేపల్లి మండలం నాగినాయన చెరువు గ్రామంలో శుక్రవారం ఆంధ్రప్రదేశ్ రీ సర్వే ప్రాజెక్టు భూమి పట్టాదారు పాసుపుస్తకాల పంపిణీ కార్యక్రమంలో మంత్రి సవిత పాల్గొన్నారు. అనంతరం ఆమె విలేకరులతో మాట్లాడారు. రైతుల సంక్షేమమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పాలన సాగిస్తోందన్నారు. సీఎం చంద్రబాబునాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే జగన్ తీసుకొచ్చిన చీకటి చట్టం ల్యాండ్ టైటిల్ యాక్ట్ ను రద్దు చేసిన విషయాన్ని గుర్తు చేశారు. ఎన్నికల్లో హామీల్లో భాగంగా పట్టాదారు పాస్ బుక్ లపై జగన్ ఫొటో తొలగించి, రైతుల హక్కుల పరిరక్షణలో భాగంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ రాజముద్రను ముద్రించి, నూతన పాస్ బుక్ లు అందజేస్తున్నామన్నారు. పాస్ బుక్ లపై జగన్ ఫొటో ఉండడంతో రైతులు, భూ యజమానులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారన్నారు. ఇపుడా ఇబ్బందులన్నీ తొలగిపోయాయన్నారు. జిల్లాలో 31,368 మంది రైతులకు నూతన పాస్ బుక్ లు అందజేస్తున్నామని మంత్రి సవిత తెలిపారు.

**జగన్ అంటేనే కుంభకోణాలు..** జగన్ అయిదేళ్ల అసమర్థ, ప్రచార యావ పాలనలో ప్రజాధనం దుర్వినియోగమైందని మంత్రి సవిత మండిపడ్డారు. పట్టాదారు పాస్ బుక్ లపైనా, సర్వే రాళ్లపైనా తన బొమ్మలు, ప్రభుత్వ కార్యాలయాలపైనా వైసీపీ రంగులు వేసుకుని ప్రజల సొమ్మును ఇష్టారాజ్యంగా దుర్వినియోగం చేసిన ఘనుడు జగన్ అని అన్నారు. జగన్, ఆయన పార్టీ నాయకులు యథేచ్ఛగా భూ ఆక్రమణలకు పాల్పడ్డారన్నారు. జగన్ అంటేనే కుంభకోణాలని విమర్శించారు. ఇష్టారాజ్యంగా రీ సర్వేలు చేయడం వల్ల రైతులు, ప్రజలు తీవ్ర ఇబ్బందుల పాలయ్యారన్నారు. కూటమి ప్రభుత్వ ఆధ్వర్యంలో రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధిని చూసి జగన్ ఓర్వలేకపోతున్నాడన్నారు. రా(ష్టాభివృద్ధిని అడ్డుకోవడానికి జగన్ శతవిధాలా ప్రయత్నిస్తున్నారని, ఆయన, వైసీపీ నాయకులు బెదిరింపులకు దిగుతున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు. అభివృద్ధే ధ్యేయంగా తమ ప్రభుత్వం పనిచేస్తోందని, జగన్ బెదిరింపుకు భయపడే ప్రసక్తే లేదని మంత్రి సవిత స్పష్టంచేశారు.

**రెవెన్యూ సమస్యలకు తక్షణ పరిష్కారాలు..** అంతకుముందు నూతన పాస్ బుక్ ల పంపిణీ సందర్భంగా మంత్రి సవిత మాట్లాడుతూ, రెవెన్యూ సమస్యలకు తక్షణ పరిష్కారాలు చూపాలన్నదే తమ కూటమి ప్రభుత్వ లక్ష్యమని స్పష్టంచేశారు. గత ప్రభుత్వ అసమర్థ పాలన, రీ సర్వే తప్పుల తడకగా సాగడం వల్ల భూ సమస్యలపై అర్జీలు ఎక్కువగా వస్తున్నాయన్నారు. దీన్ని దృష్టిలో పెట్టుకుని రాష్ట్ర వ్యాప్తంగా రెవెన్యూ క్లినిక్ ల పేరుతో భూ సమస్యలకు పరిష్కారాలు చూపుతున్నామన్నారు. రెవెన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్ జిల్లా ఇన్చార్జి మంత్రి కావడం వల్ల జిల్లాకు ఎంతో మేలు కలుగుతోందన్నారు. జిల్లాలో భూ సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించామన్నారు. రెవెన్యూ సమస్యల పరిష్కారంలో కలెక్టర్, జేసీలు విశేష కృషి చేస్తున్నారని కొనియాడుతూ, వారితో పాటు కింది స్థాయి సిబ్బంది కూడా చిత్తశుద్ధితో పనిచేయాలని మంత్రి సవిత తెలిపారు. ప్రజలకు మంచి చేయాలనే లక్ష్యంతో కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని, ఇందుకు అధికారులు కూడా సహకరించాలని దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్, రెవెన్యూ అధికారులు, నగర కార్పొరేషన్ చైర్మన్ వెంకట రమణ, ఇతర ప్రజాప్రతినిధులు, వివిధ కార్పొరేషన్ డైరెక్టర్లు, భారీ సంఖ్యలో రైతులు, స్థానికులు పాల్గొన్నారు.

# వైద్య విద్యార్థుల్లో ఆత్మహత్యల నియంత్రణకు ప్రత్యేక శిక్షణ

● క్యూపీఆర్ ఇండియా సంస్థతో ఎన్టీఆర్ ఆరోగ్య వర్సిటీ ఒప్పందం ● దేశంలోనే తొలిసారి ఏపీలో వినూత్న కార్యక్రమానికి శ్రీకారం ● రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి శ్రీ సత్యకుమార్ యాదవ్ వెల్లడి




**అమరావతి,కలంకౌంటర్ :** వైద్య విద్యార్థుల్లో మానసిక ఒత్తిడి, ఆత్మహత్యలను తగ్గించేందుకు కూటమి ప్రభుత్వం కీలక చర్యలకు ఉపక్రమించింది. అమెరికాకు చెందిన ఃఃక్వశ్చన్, పర్స్యూవేడ్ రిఫర్ ఇన్స్టిట్యూట్ ఇండియా (క్యూపీఆర్ ఐ) సంస్థతో డాక్టర్ ఎన్టీఆర్ ఆరోగ్య విశ్వవిద్యాలయం శుక్రవారం ఒప్పందాన్ని చేసుకుంది. దీని ప్రకారం.. ఎంబీబీఎస్ లో ప్రథమ సంవత్సరం (2025-26)లో అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ వైద్య కళాశాలల్లో చేరిన విద్యార్థుల్లో మానసిక వికాసం పెంపొందింపచేసేందుకు, ఒత్తిడిని పారదోలేందుకు, ఆత్మహత్య ఆలోచనల నుంచి బయటపడేలా కళాశాలల వారీగా ఎంపికచేసిన తేదీల్లో శిక్షణ ఇవ్వనున్నారు. వైద్య విద్యార్థుల విషయంలో ఒప్పందం జరగడం దేశంలోనే తొలిసారి అని రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి శ్రీ సత్యకుమార్ యాదవ్ వెల్లడించారు. ఎంబీబీఎస్ ప్రథమ సంవత్సరంలో చేరిన విద్యార్థుల్లో మానసిక ఒత్తిడి ఎక్కువగా ఉంటుందోనని వివిధ అధ్యయనాల్లో తేలినట్లు చెప్పారు. అందుకు అనుగుణంగానే ప్రథమ సంవత్సరం విద్యార్థుల్లో మానసిక వికాసం కోసం చర్యలు చేపట్టామని తెలిపారు.వైద్యారోగ్య కార్యదర్శి సమక్షంలో ఒప్పందం విజయవాడలోని డాక్టర్ ఎన్టీఆర్ ఆరోగ్య విశ్వవిద్యాలయంలో వైద్య ఆరోగ్య శాఖ కార్యదర్శి సౌరభ్ గౌర్ సమక్షంలో విద్యార్థులకు శిక్షణ కార్యక్రమాల నిర్వహణపై......అమెరికాలోని cఅమెరికన్ అసోసియేషన్ ఆఫ్ ఫిజిషియన్స్ ఆఫ్ ఇండియన్ ఆరిజన్ సంస్థకు చెందిన ప్రవాస భారతీయురాలు, చిన్నపిల్లల మానసిక వైద్య నిపుణులు డాక్టర్ అపర్ణ ఉప్పల ఈఆజ్ (ఎమోషనల్ అసెస్మెంటు ఆఫ్ స్టూడెంట్స్ బై ఎడ్యుకేటర్స్)కు డైరెక్టర్ గా ఉన్నారు. ఈమె సమన్వయకర్తగా కూపీఆర్ ఇండియా సంస్థ ద్వారా విద్యార్థులకు శిక్షణ కార్యక్రమాలు జరగనున్నాయి. ఒప్పంద కార్యక్రమంలో కార్యదర్శి సౌరభ్ గౌర్ మాట్లాడుతూ ఎంబీబీఎస్ ప్రథమ సంవత్సరంలో చేరే విద్యార్థులకు 2025-26 నుండి ఐదేళ్లపాటు శిక్షణ కార్యక్రమాలు జరుగుతాయని వెల్లడించారు. ప్రైవేట్ వైద్య కళాశాలల్లో చదివే విద్యార్థులకు ఇచ్చే శిక్షణ నిమిత్తం అయ్యే వ్యయాన్ని డాక్టర్ ఎన్టీఆర్ ఆరోగ్య వర్సిటీ భరిస్తుందని చెప్పారు.వైద్య విద్యార్థుల్లో మానసిక ఒత్తిడి ఉన్నట్లు అధ్యయనాల్లో వెల్లడిజాతీయ వైద్య కమిషన్ 2024లో నిర్వహించిన అధ్యయనంలో యుజి విద్యార్థుల్లో మానసిక సమస్యలున్నట్లు తేలింది. మానసిక రుగ్మతలు కలిగిన వారు యూజీలో 27.8 , పీజీలో 15 మంది చొప్పున ఉన్నట్లు ఎన్ఎంసీకి చెందిన నేషనల్ టాస్క్ ఫోర్స్ ఆన్ మెంటల్ హెల్త్ అండ్ వెల్-బీయింగ్ ఆఫ్ మెడికల్ స్టూడెంట్స్ నివేదిక (2024) పేర్కొంది.కళాశాలల వారీగా శిక్షఃఃఅమెరికాకు చెందిన డాక్టర్ అపర్ణ గత మూడేళ్ల నుంచి తన సేవలను రాష్ట్రంలో కొనసాగిస్తున్నారని వైద్యారోగ్య శాఖ కార్యదర్శి సౌరభ్ గౌర్ అన్నారు. ఇంటర్ విద్యార్థులకు కూడా గతంలో శిక్షణ ఇప్పించామన్నారు. ఃఃఅడపాదడపా ప్రభుత్వ వైద్య కళాశాలల్లో కూడా మానసిక ఒత్తిడి తగ్గించే కార్యక్రమాలు జరిగాయి. ఇకమీదట అధికారికంగా ప్రభుత్వ, ప్రైవేట్ వైద్య కళాశాలల్లో శిక్షణ కార్యక్రమాల నిర్వహణపై ప్రత్యేక ప్రణాళికలు సిద్ధం చేస్తున్నాం. విద్యార్థులతో నేరుగా మానసిక వైద్య నిపుణులు సమావేశమై వారిలో సందేహాల్ని నివృత్తి చేస్తారు. ప్రశ్నావళి ద్వారా విద్యార్థుల మానసిక స్థితిపై అంచనా వేసి, తదనుగుణంగా వారికి కౌన్సెలింగ్ ఇస్తారు. ప్రతి వైద్య కళాశాలలో ఎంపికచేసే ఒక సమన్వయకర్త ద్వారా శిక్షణ కార్యక్రమాలు విద్యార్థులకు మేలుచేకూర్చేలా నిర్వహిస్తాంఃః అని డాక్టర్ ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ వైస్-ఛాన్సలర్ చంద్రశేఖర్, రిజి(స్టార్ రాధికారెడ్డి తెలిపారు. ఒప్పంద కార్యక్రమంలో కూసీఆర్ ఇండియా ముఖ్య ప్రతినిధి మార్క్, ఇతర ప్రముఖులు పాల్గొన్నారు.

# ఏపీ నెంబర్ వన్ అంటూ ఫోర్బ్ కథనం... మంత్రి నారా లోకేశ్ స్పందన

● ఫోర్బ్స్ ఇండియా నివేదికపై స్పందించిన మంత్రి నారా లోకేశ్ ● ఇదే స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ అంటూ ట్వీట్ ● దేశంలో పెట్టుబడుల ఆకర్షణలో ఏపీకి అగ్రస్థానం ● FY26లో 25.3 శాతం వాటాతో మొదటి స్థానంలో ఆంధ్రప్రదేశ్ ● తర్వాతి స్థానాల్లో ఒడిశా, మహారాష్ట్ర ఉన్నాయని తెలిపిన ఫోర్బ్స్



**అమరావతి,కలంకౌంటర్ :** ప్రతిష్ఠాత్మక బిజినెస్ మ్యాగజైన్ cఫోర్బ్స్ ఇండియాc ప్రచురించిన ఓ కథనంపై ఏపీ ఐటీ, విద్యా శాఖ మంత్రి నారా లోకేశ్ స్పందించారు. ఆంధ్రప్రదేశ్ కేవలం పోటీ పడటం లేదని, అందరినీ అధిగమించి ముందుకు దూసుకెళుతోందని ఆయన పేర్కొన్నారు. భారతదేశంలో పెట్టుబడుల ఆకర్షణలో ఆంధ్రప్రదేశ్ అగ్రస్థానంలో నిలిచిందని cఫోర్బ్స్ ఇండియాc తన నివేదికలో వెల్లడించింది. ఈ మేరకు బ్యాంక్ ఆఫ్ బరోడా నివేదికను ఉటంకిస్తూ ఓ కథనం వెలువరించింది.

**ఆ కథనం ప్రకారం...** పెట్టుబడులను ఆకర్షించడంలో ఆంధ్రప్రదేశ్ దేశంలోనే సరికొత్త చరిత్ర సృష్టించింది. 2026 ఆర్థిక సంవత్సరం తొలి తొమ్మిది నెలల్లో దేశవ్యాప్తంగా వచ్చిన ప్రతిపాదిత పెట్టుబడులలో ఏకంగా 25.3 వాటాను కైవసం చేసుకుని అగ్రగామిగా నిలిచింది. ప్రముఖ ప్రభుత్వ రంగ సంస్థ బ్యాంక్ ఆఫ్ బరోడా విడుదల చేసిన తాజా నివేదిక ఈ విషయాన్ని స్పష్టం చేసింది. పెట్టుబడుల స్వీకరణలో ఒడిశా (13.1 ), మహారాష్ట్ర (12.8 ) వంటి పారిశ్రామిక రా(ష్టాలను వెనక్కి నెట్టి ఏపీ స్పష్టమైన ఆధిక్యాన్ని ప్రదర్శించింది. భారతదేశ పారిశ్రామిక, పెట్టుబడుల గమనంలో కీలక మార్పు చోటుచేసుకుంటోందని, వృద్ధి ఇప్పుడు తూర్పు, దక్షిణ రా(ష్టాల వైపు మళ్లుతోందని ఈ నివేదిక సూచిస్తోంది. నివేదిక ప్రకారం, ఈ ఆర్థిక సంవత్సరం తొలి తొమ్మిది నెలల్లో దేశవ్యాప్తంగా మొత్తం రూ.26.6 లక్షల కోట్ల విలువైన పెట్టుబడులు ప్రతిపాదనకు వచ్చాయి. ఇది గతేడాది ఇదే సమయంతో పోలిస్తే 11.5 అధికం. ఇందులో సింహభాగం, అంటే 51.2 పెట్టుబడులు కేవలం ఆంధ్రప్రదేశ్, ఒడిశా, మహారాష్ట్రలోనే కేంద్రీకృతమయ్యాయి. ఈ మూడింటిలోనూ ఏపీ తిరుగులేని ఆధిపత్యంతో మొదటి స్థానంలో నిలవడం విశేషం.

**లోకేశ్ ఏమన్నారంటే...!** ఈ అద్భుతమైన విజయంపై రాష్ట్ర ఐటీ, ఎల(క్టానిక్స్, మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రి నారా లోకేశ్ ఎక్స్ వేదికగా స్పందించారు. ఃఃఆంధ్రప్రదేశ్ ఇప్పుడు ఇతరులను అందుకోవడం లేదు, వారిని దాటి ముందుకు దూసుకుపోతోంది. స్థిరమైన సంస్కరణలు, నిర్ణయాలు తీసుకోవడంలో వేగం, పెట్టుబడిదారులకు స్పష్టమైన భరోసా ఇవ్వడం వల్లే ఈ అసాధారణ ఫలితం సాధ్యమైంది. పారదర్శకమైన విధానాలతో కూడిన వాతావరణాన్ని సృష్టించడం, పరిశ్రమలకు పెద్దపీట వేయడం, చెప్పిన హామీలను క్షేత్రస్థాయిలో అమలు చేయడంపైనే మా ప్రభుత్వం దృష్టి సారించిందిఃః అని ఆయన పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న పెట్టుబడిదారుల స్నేహపూర్వక పాలన, అనుమతులలో వేగం, రంగాల వారీగా ప్రత్యేక విధానాలు, మౌలిక సదుపాయాలపై భారీగా దృష్టి పెట్టడమే ఈ విజయానికి కారణమని ప్రభుత్వం విశ్లేషిస్తోంది. ముఖ్యంగా ఓడరేవులు, పారిశ్రామిక కారిడార్లు, లాజిస్టిక్స్, ఇంధన, డిజిటల్ రంగాలలో మౌలిక వసతులను బలోపేతం చేయడం కలిసొచ్చింది. దేశీయ, అంతర్జాతీయ పెట్టుబడిదారులతో ప్రభుత్వం నిరంతరం జరుపుతున్న చర్చలు, స్థిరమైన విధానాలు, వేగవంతమైన పాలన కారణంగా తయారీ, పునరుత్పాదక ఇంధనం, ఎల(క్టానిక్స్, డేటా సెంటర్లు, మౌలిక సదుపాయాల రంగాలలో భారీ పెట్టుబడులు తరలివస్తున్నాయి. ఃఃవచ్చే ప్రతి పెట్టుబడి క్షేత్రస్థాయిలో ఫ్యాక్టరీలు, ఉద్యోగాలు, మన ప్రజలకు ఆర్థిక అవకాశాలుగా మారాలి. పెట్టుబడిదారులతో దీర్ఘకాలిక భాగస్వామ్యాలను నిర్మించడం, ఉద్యోగాల కల్పనకు ప్రాధాన్యత ఇవ్వడం కొనసాగిస్తాంఃః అని నారా లోకేశ్ పునరుద్ఘాటించారు. ఈ ప్రదర్శనతో, భారతదేశ తదుపరి పారిశ్రామిక వృద్ధికి ఆంధ్రప్రదేశ్ ఒక కీలక చోదకశక్తిగా, పోటీతత్వ పాలనకు ఒక ప్రమాణికంగా తన స్థానాన్ని మరింత పటిష్టం చేసుకుంది.

# శంషాబాద్‌లో కమ్ముకున్న పొగమంచు.. విశాఖ సహా 10 విమాన సర్వీసులు రద్దు

●శంషాబాద్ నుంచి వెళ్లాల్సిన విమానాలను రద్దు చేస్తూ డీజీసీఏ నిర్ణయం●ముంబై, బెంగళూరు, కోయంబత్తూరు, కోల్‌కతా, కొచ్చి, వారణాసి, ఇండోర్, పాట్నా, గౌహతి విమానాలు రద్దు ●జాతీయ రహదారులపై దట్టమైన పొగ అలుముకోవడంతో ఢీకొన్న వాహనాలు



**తెలంగాణ, కలంకౌంటర్ :** తెలంగాణ రాష్ట్రంలో చలి తీవ్రత రోజురోజుకు పెరుగుతోంది. హైదరాబాద్ నగరంలో దట్టమైన పొగమంచు కమ్ముకోవడంతో శంషాబాద్‌లోని రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం నుంచి వెళ్లాల్సిన 10 విమానాలను రద్దు చేశారు. ప్రతికూల వాతావరణం కారణంగా విశాఖపట్నంతో పాటు ముంబై, బెంగళూరు, కోయంబత్తూరు, కోల్‌కతా, కొచ్చి, వారణాసి, ఇండోర్, పాట్నా, గౌహతి వెళ్లవలసిన విమాన సర్వీసులను రద్దు చేస్తూ డీజీసీఏ నిర్ణయం తీసుకుంది. తెలంగాణలోని పలు ప్రాంతాల్లో రెండు మూడు రోజులుగా పొగమంచు కమ్ముకుంటోంది. ఈరోజు హైదరాబాద్-విజయవాడ, హైదరాబాద్-బెంగళూరు జాతీయ రహదారులపై కూడా దట్టమైన పొగ మంచు అలుముకోవడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. పొగమంచు కారణంగా హైదరాబాద్-బెంగళూరు జాతీయ రహదారిపై పలు వాహనాలు పరస్పరం ఢీకొన్నాయి. శంషాబాద్ నుంచి సుమారు 10 కిలోమీటర్ల మేర ట్రాఫిక్ స్తంభించింది.

# పిల్లల భవిష్యత్తే లక్ష్యంగా విద్యా సామగ్రి పంపిణీ

● జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల ● నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతూ... కలెక్టర్ కు పలువురు అందించిన విద్యాసామగ్రిని విద్యార్థులకు అందజేసిన కలెక్టర్



**నెల్లూరు,కలంకౌంటర్ :** శ్రద్ధతో చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. జనవరి ఒకటిన నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతూ...జిల్లా కలెక్టర్ కు పలువురు ప్రజా ప్రతినిధులు, అధికారులు, ప్రముఖులు అందించిన విద్యాసామగ్రిని పేద విద్యార్థులకు కలెక్టర్ అందజేశారు. పిల్లల భవిష్యత్తే లక్ష్యంగా విద్యార్థుల విద్యాభివృద్ధి, ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి సారిస్తూ, జిల్లాలోని పిల్లలకు నిఘంటువులు, నోట్ పుస్తకాలు తదితర విద్యా సామగ్రి, పండ్లు, స్వీట్లు.. పంపిణీ చేశారు. ఈ క్రమంలో జనవరి 01వ తేదీన నగరంలోని ఆర్. కె. నగర్ లో గల జనహిత - వాత్సల్య అనాధాశ్రమంలో చదువుతున్న విద్యార్థులకు 250 విద్యాసామగ్రి, స్వీట్స్, పండ్లు పంపిణీ చేశారు. అలాగే శుక్రవారం కావలి లో గల ఎస్ సి బాలికల హాస్టల్ విద్యార్థులకు కలెక్టర్ అందజేశారు.

**జిల్లా కలెక్టర్ పంపిణీ చేసిన విద్యాసామగ్రి, ఆహార పదార్థాలు :** లాంగ్ నోట్ పుస్తకాలు - 834, షార్ట్ నోట్ పుస్తకాలు - 368, పరీక్ష ప్యాడ్లు - 138, పెన్సిళ్లు - 180, పెన్స్ - 795, పెన్-పెన్సిల్ కాంబో బాక్సలు - 40 ప్యాకెట్లు, కలర్ క్రేయాన్లు - 10 ప్యాకెట్లు, నిఘంటువులు - 262, అట్లాస్‌లు - 9, ఇంగ్లీష్ వ్యాకరణ పుస్తకాలు - 4, వాల్మీకి రామాయణం పుస్తకాలు - 7 ..వీటితో పాటు ఆపిల్స్ - 90, నారింజలు - 130 స్వీట్లు - 4 కిలోలు, కేక్ - 1 కిలో...ఆహార పదార్థాలను కలెక్టర్ పంపిణీ చేసిన వాటిల్లో ఉన్నాయి. విద్యార్థుల అవసరాలను గుర్తించి వారికి చదువుకు అవసరమైన పుస్తకాలు, లేఖన సామగ్రిని అందించడం ద్వారా వారి విద్యా ప్రగతికి తోడ్పాటు అందించడమే లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు కలెక్టర్ తెలిపారు. విద్యార్థులు ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకుని ఉన్నత స్థాయికి చేరుకోవాలని కలెక్టర్ ఆ ప్రకటనలో ఆకాంక్షించారు.

# రైతు సమస్యల పరిష్కారానికి అధిక ప్రాధాన్యత.. పెడన ఎమ్మెల్యే కాగిత





**బంటుమిల్లి,కలంకౌంటర్ :** రాష్ట్రంలో కూటమీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి రైతు సంక్షేమానికి రైతు సమస్యల పరిష్కారానికి అధిక ప్రాధాన్యతను ఇస్తోందని పెడన ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ స్పష్టం చేశారు. శుక్రవారం బంటుమిల్లి మండలం కొర్లపాడు గ్రామంలో జరిగిన రైతులకు కొత్త పట్టాదారు పాస్పుస్తకాలు పంపిణీ కార్యక్రమం గ్రామసభ లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో జరిగిన ఈ గ్రామ సభలో కాగిత కృష్ణ ప్రసాద్ రైతులకు కొత్తగా రాజముద్రతో మంజూరైన పాస్ పుస్తకాలను రైతులకు పంపిణీ చేశారు ఈ సందర్భంగా జరిగిన గ్రామసభలో ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం చేసిన తప్పిదాలను చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం సరి చేసుకుని వస్తోందన్నారు. రీ-సర్వే ద్వారా భూ వివాదాలకు శాశ్వత పరిష్కారం లభించటంతో పాటు రాజముద్రతో అందించే పట్టాదారు పాసు పుస్తకాలు రైతుల కు భరోసా కలిగిస్తుందన్నారు. రీ-సర్వే ద్వారా భూ వివాదాలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని, భవిష్యత్తో రైతులు బ్యాంకు రుణాలు, ప్రభుత్వ పథకాలు సులభంగా పొందేందుకు ఈ పాసు పుస్తకాలు ఉపయోగపడతాయ న్నారు. రైతు సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో వ్యవసాయ రంశీగ బలోపేతం అవుతుందన్నారు.గత పాలకులు వ్యవస్థలను ఎలా నాశనం చేశారో అందరికీ తెలుసన్నారు. ప్రజల ఆస్తులపై మహాత్మా గాంధీ మాదిరిగా జగన్ ఆయన ఫోటోలను ముద్రించుకొని, ప్రజాధనంతో పబ్లిసిటీ చేసుకున్నారని మండిపడ్డారు. భూ యజమానుల ఫోటోలతో కూడిన పాసు పుస్తకాలను కూటమి ప్రభుత్వం పంపిణీ చేయడం మంచి కార్యక్రమం అని హర్షం వ్యక్తం చేశారు. ప్రభుత్వ రాజముద్రతో కూడిన పాస్ పుస్తకాలను రైతులు ఎంతో ఆనందంగా తీసుకుంటున్నారని అన్నారు. నేటి నుండి ఈ నెల 9వ వరకు పంపిణీ కార్యక్రమం జరుగుతుందని. రైతాంగం ఆనందపడేలా మంచి కార్యక్రమాలు నిర్వహిస్తున్న ఆంధ్రప్రదేశ్ సీఎం చంద్రబాబు నాయుడు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ లకుఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ ధన్యవాదములు తెలిపారు. గ్రామసభలో రైతులు ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్కు ఘనంగా సన్మానం చేశారు. బంటుమిల్లి తాసిల్దార్ కాగిత పూర్ణచంద్రరావు అధ్యక్షతన జరిగిన ఈ గ్రామ సభ పాశు పుస్తకాల పంపిణీ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కూనపరెడ్డి వీరబాబు డీసీ చైర్మన్ బొర్రా కాశీ విశ్వేశ్వరరావు ఏఎంసీ చైర్మన్ ఓడుగు తులసిరావు, బంటుమిల్లి కోఆపరేటివ్ బ్యాంక్ చైర్ పర్సన్ ఇల్లూరి లీలా కృష్ణ మైనార్టీ సెల్ నాయకులు ఎండి నజీర్ ఎస్సీ సెల్ నాయకులు భూపతి రమేష్ ఆకునూరి రత్నకుమార్, ఆర్ ఐ బత్తుల శివశంకర్, వీఆర్వోలు సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు

# సంధ్య గొబ్బెమ్మ లు భోగిపళ్ళు





**పెడన,కలంకౌంటర్ :** పవిత్ర ధనుర్మాసాన్ని పురస్కరించుకొని పట్టణ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో వాసవి మహిళా మండలి కేసిజిఎఫ్ వాసవి క్లబ్ పొట్టి శ్రీరాములు పెడన వారి నేతృత్వంలో స్థానిక శ్రీ వాసవి క్షేత్రమునందు ఆర్యవైశ్య బాల బాలికలకు సంధ్య గొబ్బెమ్మలు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో 30 మంది బాల బాలికలతో శ్రీ వాసవి క్షేత్రం ఆలయ ప్రధాన అర్చకులు స్వర్ణ సాయిబాబు అత్యంత భక్తి శ్రద్ధలతో పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా మునగాల నిధీర్ కు వేసిన కృష్ణుడు వేషం పలువురును ఆకట్టుకుంది. ఈ సందర్భంగా చిన్నారులకు భోగి పళ్ళు పోసి పలు ఆటలు పాటలు నిర్వహించారు. పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు డా. కొల్లూరి చిన్న పర్యవేక్షణలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో పాల్గొన్న 100 మంది మహిళలకు శ్రీ వాసవి మహిళా మండలి కెసిజిఎఫ్ వాసవి క్లబ్ పొట్టి శ్రీరాములు పెడన వారు తీర్థ ప్రసాదములతో పాటు సెనగలు పళ్ళు పసుపు కుంకుమ తాంబూలం అందజేశారు. ఈ కార్యక్రమంలో కెసిజిఎఫ్ వాసవి క్లబ్ పొట్టి శ్రీరాములు పెడన అధ్యక్షురాలు కొమ్మూరి విజయదుర్గ ప్రధాన కార్యదర్శి జవాజ మాధవి కోశాధికారి తమ్మన అన్నపూర్ణ కార్యవర్గ సభ్యులు జల్లూరి శిరీష కేతేపల్లి చంద్రకళ కొల్లిపర స్వర్ణ లేఖ దేసు లక్ష్మి శ్రీ వాసవి మహిళా మండలి గౌరవ సలహాదారులు కొల్లూరి మంజులత ఆలపాటి లక్ష్మి గౌరవ అధ్యక్షురాలు కొమ్మూరి సుధారాణి అధ్యక్షురాలు మామిడి సావిత్రి ప్రధాన కార్యదర్శి కొల్లూరి పద్మ కోశాధికారి కొమ్మూరి సుమన తదితరులు పాల్గొన్నారు.

# కిలో రూ.20 తో సబ్సిడీ కింద గోధుమ పిండి పంపిణీ చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం

● తిరుపతిలో గోధుమ పిండి పంపిణీ చేసిన జిల్లా ఇంచార్జ్ జాయింట్ కలెక్టర్





**తిరుపతి, కలంకౌంటర్ :** రాష్ట్ర ప్రభుత్వం సబ్సిడీ కింద రేషన్ షాపుల ద్వారా కిలో 20 రూపాయలతో గోధుమ పిండి పంపిణీ చేస్తున్నదని జిల్లా ఇంచార్జ్ జాయింట్ కలెక్టర్, నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్. మౌర్య పేర్కొన్నారు. శుక్రవారం తిరుపతి పట్టణం గిరిపురంకు చెందిన ఎఫ్ పి షాపు నెం 09 నందు సబ్సిడీ గోధుమ పిండిని జిల్లా ఇంచార్జ్ జాయింట్ కలెక్టర్, నగరపాలక సంస్థ కమిషనర్ లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డిఎస్ఓ శ్రీనివాస రాజు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఇంచార్జ్ జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా గల 26 జిల్లాల్లో సబ్సిడీ కింద కిలో రూ.20తో గోధుమ పిండి పంపిణీ చేయడానికి నిర్ణయించిందని తెలిపారు. ఇందులో భాగంగా తిరుపతి పట్టణానికి 50 టన్నుల గోధుమ పిండి సరఫరా చేసిందని తెలిపారు. తిరుపతి పట్టణంలో గల 102 రేషన్ షాపుల పరిధిలో ఉన్న 62 వేల రేషన్ కార్డుదారులకు ఈ గోధుమ పంపిణీ చేయడం జరుగుతుందన్నారు.

# పోక్సో కేసులో నిందితుడికి 20సం.ల. జైలు, జరిమాన - జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్





**విజయనగరం,కలంకౌంటర్ :** విజయనగరం జిల్లా బాడంగి పోలీసు స్టేషనులో 2024సం.లో నమోదైన పోక్సో కేసులో నిందితుడు బాడంగి మండలం, వాడాడ గ్రామంకు చెందిన వాడాడ వెంకటరమణ (23 సం.లు)కు విజయనగరం పోక్సో కోర్టు ప్రత్యేక న్యాయమూర్తి కే.నాగమణి 20సంవత్సరాల కఠిన కారాగార శిక్ష, రూ.5,000/-లు జరిమానా విధించడంతోపాటు, బాధితురాలికి పరిహారంగా రూ.5 లక్షలు మంజూరు చేస్తూ జనవరి 2న తీర్పు వెల్లడించారని విజయనగరం జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్ తెలిపారు. వివరాల్లోకి వెళ్ళితే.. విజయనగరం జిల్లా, బాడంగి మండలం, రాజేరు గ్రామానికి చెందిన ఒక మైనరు బాలిక (14 సం.లు) కనపడుటలేదని బాలిక తల్లి ఇచ్చిన ఫిర్యాదుపై బాడంగి పోలీసు స్టేషను ఎస్ఐ జె.తారకేశ్వరరావు డిసెంబర్ 28 న మిస్సింగు కేసు నమోదుచేసి దర్యాప్తు చేపట్టారు. కేసు దర్యాప్తులో బాడంగి మండలం, వాడాడ గ్రామానికి చెందిన ఒక నిందితుడు వాడాడ వెంకటరమణ (23 సం.లు) ఆ మైనరు బాలికను ప్రేమిస్తున్నాని వెంటపడుతూ, పెళ్లి చేసుకుంటానని నమ్మించి మైనర్ బాలికను కత్తిపూడి తీసుకొని వెళ్లి, అక్కడ ఆ బాలికను శారీరకంగా పలు మార్లు అనుభవించాడని తెలియడంతో పోక్సో చట్టం క్రింద కేసును ఆల్టర్ చేయగా, బొబ్బిలి డిఎస్పీ జి.భవ్యరెడ్డి కేసును దర్యాప్తు చేపట్టి, నిందితుడిని అరెస్టు చేసి రిమాండుకు తరలించి, నిందితుడిపై న్యాయ స్థానంలో అభియోగ పత్రం దాఖలు చేసారన్నారు.నిందితుడు బాడంగి మండలం, వాడాడ గ్రామంకు చెందిన వాడాడ వెంకటరమణ (23 సం.లు) పై నేరారోపణలు రుజువు కావడంతో విజయనగరం పోక్సో కోర్టు ప్రత్యేక న్యాయమూర్తి కే.నాగమణి 20సంవత్సరాల కఠిన కారాగార శిక్ష, రూ.5,000/- లు జరిమానా విధించడంతోపాటు, బాధితురాలికి పరిహారంగా రూ.5 లక్షలు మంజూరు చేస్తూ జనవరి 2న తీర్పు వెల్లడించారని జిల్లా ఎస్పీ తెలిపారు. ఈ కేసులో నిందితుడిపై నేరం నిరూపణ అయ్యే విధంగా పోలీసులు తరుపున ఫోక్సో కోర్టు ఇన్చార్జ్ పబ్లిక్ ప్రాసిక్యూటరు ఎం. ఖజానారావు వాదనలు వినిపించారన్నారు. ఈ కేసులో క్రియాశీలకంగా పనిచేసి, నిందితుడిని శిక్షించబడే విధంగా సమర్థవంతంగా పని చేసిన బొబ్బిలి డిఎస్పీ జి.భవ్యరెడ్డి, బొబ్బిలి రూరల్ సి.ఐ. కె.నారాయణరావు, బాడంగి ఎస్ఐ జె.తారకేశ్వరరావు, సి.ఎం.ఎస్. హెచ్.సి.సిహెచ్. రామకృష్ణ, కోర్టు హెడ్ కానిస్టేబులు బి.మహేష్, స్పెషల్ పిపి ఎం. ఖజానారావులను జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్ ప్రత్యేకంగా అభినందించారు.

# కోతుల బెడద నుంచి కొండ పర్వ గ్రామస్తులను కాపాడండి.



**విస్సన్నపేట,కలంకౌంటర్ :** విస్సన్నపేట మండలం, కొండ పర్వ గ్రామంలో కోతుల బెడద తీవ్రంగా ఉందని, సుమారుగా 1000, కోతులు గ్రామం మొత్తం కూడా తిరుగుతూ ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తూ, ముఖ్యంగా ఆడవారి మీద, చిన్నపిల్లల మీద భౌతిక దాడులు చేస్తూ, తీవ్ర భయానక పరిస్థితులను సృష్టించడం జరుగుతుందని, మరియు ముఖ్యంగా ఇళ్లలో చొరబడి వస్తువులను, ఆహార పదార్థాలను పాడు చేస్తున్నాయని, ఇప్పటివరకు సుమారు 50 మంది గ్రామస్తుల మీద దాడులు చేసి, తీవ్రంగా గాయపరచడం జరిగిందని, ఈ సమస్య మీద తక్షణమే స్పందించి గ్రామ ప్రజలను కోతుల బారి నుండి కాపాడవలసిందిగా కోరుతూ విసన్నపేట ఎంపీడీవో చిన్నరాట్నాలుని కలిసి వినతిపత్రం సమర్పించడం జరిగింది, ఈ కార్యక్రమంలో సామాజిక కార్యకర్త బోట్ల శివ సత్యనారాయణ, గ్రామస్తులు, వేముల గోపి, మహమ్మద్ సుభాని, కొవ్వూరి సురేష్, కుక్కల పూర్ణచంద్రరావు, కారంగుల శివ కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీ కి శుభాకాంక్షలు తెలిపిన బండి



**మచిలీపట్నం,కలంకౌంటర్ :** మచిలీపట్నం పార్లమెంట్ సభ్యులు వల్లభనేని బాలశౌరికి ఆంగ్లనామ సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన మచిలీపట్నం జనసేన పార్టీ ఇంచార్జ బండి రామకృష్ణ,జనసేన పార్టి నగరఅధ్యక్షుడు గడ్డంరాజు , జనసేన పార్టీ శ్రేణులు.

# నంద్యాలలో వైసీపీకి షాక్.. టీడీపీ తీర్థం పుచ్చుకున్న కీలక నేత

**అమరావతి, కలంకౌంటర్ :** నంద్యాల జిల్లా రాజకీయాల్లో కీలక పరిణామం చోటుచేసుకుంది. వైసీపీకి గట్టి ఎదురుదెబ్బ తగిలింది. పార్టీ పార్లమెంట్ సోషల్ మీడియా ఇన్చార్జిగా పనిచేసిన పీవీ ప్రదీప్ రెడ్డి ఇవాళ టీడీపీలో చేరారు. మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిరెడ్డికి అత్యంత సన్నిహితుడిగా పేరున్న ఆయన పార్టీ మారడం స్థానికంగా చర్చనీయాంశంగా మారింది. నంద్యాల టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండీ ఫిరోజ్ సమక్షంలో ప్రదీప్ రెడ్డి పసుపు కండువా కప్పుకొని పార్టీలో చేరారు. ఈ సందర్భంగా టీడీపీ నేతలు ఆయనకు సాదర స్వాగతం పలికారు. గతంలో వైసీపీ పార్లమెంట్ సోషల్ మీడియా ఇన్చార్జిగా సమర్థవంతంగా నడిపించిన ప్రదీప్ రెడ్డి, ప్రభుత్వ పథకాల ప్రచారంలో కీలకంగా వ్యవహరించారు. అలాంటి వ్యక్తి టీడీపీలో చేరడం రాజకీయంగా ప్రాధాన్యతను సంతరించుకుంది. ఈ సందర్భంగా ప్రదీప్ రెడ్డి మాట్లాడుతూ... ప్రజాస్వామ్య విలువలకు టీడీపీ కట్టుబడి ఉందని, ప్రజల సమస్యలపై ఆ పార్టీ చేస్తున్న పోరాటం తనను ఆకర్షించిందని తెలిపారు. నంద్యాల అభివృద్ధి, రాష్ట్ర భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని టీడీపీ నాయకత్వంలో పనిచేయాలని నిర్ణయించుకున్నట్లు చెప్పారు. పార్టీ అధిష్ఠానం ఏ బాధ్యత అప్పగించినా చిత్తశుద్ధితో పనిచేస్తానని ఆయన స్పష్టం చేశారు.

# స్త్రీలలో మెనోపాజ్ పై అవగాహన సదస్సు



**తిరువూరు,కలంకౌంటర్ :** స్థానిక ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో లయన్స్ క్లబ్ ఆఫ్ తిరువూరు, సమత, లెజెండ్స్ , వాకర్స్ క్లబ్ సంయుక్త ఆధ్వర్యంలో స్త్రీలలో మెనోపాజ్ వలన కలిగే శారీరక, మానసిక సమస్యలపై అవగాహనా సదస్సు ఏర్పాటు చేయడం జరిగింది. ప్రముఖ సీనియర్ గైనకాలజిస్ట్, సంతాన సాఫల్య వైద్య నిపుణులు, డాక్టర్ వి పద్మజ ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొని మెనోపాజ్ వల్ల స్త్రీలలో కలిగే మానసిక శారీరక సమస్యలపై అవగాహన కలిగించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు పసుమర్తి వెంకటేశ్వరరావు, వాకర్స్ క్లబ్ అధ్యక్షులు లయన్ డాక్టర్ తాళ్లూరి రామకోటేశ్వరరావు సమతా క్లబ్ అధ్యక్షులు, కంచర్ల శశికళ లెజెండ్స్ క్లబ్ అధ్యక్షులు డి జ్వాలా నరసింహారావు, పసుమర్తి వెంకట రమణి, కొత్త గుండ్ల పద్మ , గంజా త్రినాధ కుమారి , నాగు బండి రామలక్ష్మీ , కంచర్ల ముత్య ప్రసాద్ , కొమ్మినేని రాజేష్ ఖన్నా , నాగుబండి రాజేశ్వరరావు, నాళ్లా రాజారావు , నాగుబండి ప్రకాశరావు, గంజా క ృష్ణ మోహన్, నూతక్కి రాఘవరావు , సంగా వెంకటేశ్వర రావు పాల్గొన్నారు.





తిరువూరు ఆర్టీసీ డిపో లో శుక్రవారం జరిగిన రహదారి భద్రతా మాస కార్యక్రమం లో పాల్గొన్న సీ ఐ గిరిబాబు, ఎస్ ఐ లు శాతకర్ణి, రాజు, డిపో మేనేజర్ సుబ్రహ్మణ్యం.

-తిరువూరు,కలంకౌంటర్ :

# వినతులు స్వీకరించిన మంత్రి సవితమ్మ





**పెనుకొండ,కలంకౌంటర్ :** మంత్రి క్యాంప్ కార్యాలయానికి వివిధ సమస్యలు, కారణాలపై విచ్చేసిన ప్రజలు, ప్రజాప్రతినిధులు, అధికారులు, నాయకులతో సమావేశమై వారి సమస్యలను విని పరిష్కారం చేస్తానని హామీ ఇచ్చిన ×రాష్ట్ర బీసీ సంక్షేమ చేనేత జౌళి శాఖల మంత్రి సవిత .

## బండారు అక్షరాలు సమాజంపై సంధించిన అస్త్రశస్త్రాలు

● సత్యాన్వేషణ పుస్తకావిష్కరణ సభలో శాసనసభ్యులు మండలి బుద్ధప్రసాద్



**విజయవాడ,కలంకౌంటర్ :** సీనియర్ జర్నలిస్ట్, కాలమిస్ట్ బండారు రాధాకృష్ణ అక్షరాలు సమాజంపై సంధించిన అస్త్రశస్త్రాలు అని అవనిగడ్డ శాసన సభ్యుడు, ప్రపంచ తెలుగు రచయితల సంఘం గౌరవాధ్యక్షుడు మండలి బుద్ధప్రసాద్ అన్నారు. కృష్ణాజిల్లా రచయితల సంఘం ఆధ్వర్యంలో బందరురోడ్డులోని సర్వోత్తమ భవన్ లో శుక్రవారం బండారు రాధాకృష్ణ రచించిన ‹సత్యాన్వేషణ› వ్యాసాల సంపుటిని ఆయన ఆవిష్కరించారు. అనంతరం బుద్ధప్రసాద్ మాట్లాడుతూ పాత్రికేయులకు ప్రశ్నించే గుణం ఉండాలన్నారు. రాధాకృష్ణ ప్రశ్నించే పాత్రికేయునిగా సమాజాన్ని పరిశీలించేవారని గుర్తుచేశారు. ఆరు దశాబ్దాల అనుభవమున్న ఆయన జర్నలిస్టు అనుభవాలను పుస్తకంగా తీసుకువస్తే రేపటి తరానికి ఎంతో ఉపయోగపడుతుందన్నారు. నేటి ప్రజాస్వామ్యం- ధనస్వామ్యంగా మారిపోవడాన్ని ప్రతి ఒక్కరూ ప్రశ్నించాలన్నారు. విశ్రాంత ఆధ్యాపకుడు డాక్టర్ 50 వ్యాసాలను ఎంపిక చేసి సత్యాన్వేషణ పేరుతో వ్యాసాలుగా ప్రచురించినట్లు తెలిపారు. నవమల్లెతీగ సంపాదకుడు కలిమిశ్రీ మాట్లాడుతూ- వ్యక్తిగత ప్రయోజనాల కోసం రచనలు చేస్తున్న రచయితలున్న నేటి తరుణంలో ఎలాంటి వ్యక్తిగత ప్రయోజనం ఆశించకుండా సమాజ పునరుద్ధరణ కోసం, వ్యవస్థలో మార్పుకోసం రాధాకృష్ణ రచనలు చేశారన్నారు. రచయిత బండారు రాధాకృష్ణ తనకు ప్రేరణ కలిగించిన అంశాలను వివరించారు. కృష్ణాజిల్లా రచయితల సంఘం అధ్యక్షుడు గుత్తికొండ సుబ్బారావు సభకు అధ్యక్షత వహించారు. రచయితల సంఘం ప్రధాన కార్యదర్శి డాక్టర్ జీవీ పూర్ణచందు. ఆకాశవాణి దూరదర్శన్ విశ్రాంత సంచాలకుడు గుత్తికొండ కొండలరావు, సీనియర్ పాత్రికేయుడు టీవీ సుబ్బయ్య, సర్వోత్తమ గ్రంథాలయం నిర్వాహకురాలు రావి శారద పాల్గొన్నారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన కవులు స్వీయ కవితాగానం చేశారు. నాదెళ్ళ ఉమాదేవి ప్రదర్శించిన వీణవాదన శ్రావ్యంగా సాగింది. వివిధ ప్రాంతాలనుంచి వచ్చిన సాహితీవేత్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఏపీ, తెలంగాణ మధ్య నీటి పంచాయితీల కోసం ప్రత్యేక కమిటీ

● ఏపీ, తెలంగాణ మధ్య నదీ జలాల వివాదాల పరిష్కారానికి కేంద్రం కమిటీ ● సీడబ్ల్యూసీ ఛైర్మన్ నేతృత్వంలో పనిచేయనున్న నిపుణుల బృందం ● గతేడాది జరిగిన అపెక్స్ కౌన్సిల్ సమావేశంలో దీనిపై నిర్ణయం ● కృష్ణా జల వివాదాల ట్రైబ్యునల్-2 గడువును పొడిగించిన కేంద్రం ● పెండింగ్ ప్రాజెక్టులు, నీటి పంపిణీపై కమిటీ సమగ్ర అధ్యయనం



**అమరావతి, కలంకౌంటర్ :** ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల మధ్య దశాబ్దకాలంగా కొనసాగుతున్న కృష్ణా, గోదావరి నదీ జలాల వివాదాల పరిష్కారానికి కేంద్ర ప్రభుత్వం కీలక ముందడుగు వేసింది. ఈ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపేందుకు ఓ ఉన్నతస్థాయి నిపుణుల కమిటీని ఏర్పాటు చేస్తూ కేంద్ర జలశక్తి మంత్రిత్వ శాఖ గురువారం ఉత్తర్వులు జారీ చేసింది. కేంద్ర జలవనరుల సంఘం (సీడబ్ల్యూసీ) ఛైర్మన్ ఈ కమిటీకి అధ్యక్షత వహిస్తారు. కృష్ణా, గోదావరి నదీ యాజమాన్య బోర్డుల (కేఆర్ఎంబీ, జీఆర్ఎంబీ) ఛైర్మన్లు, జాతీయ జల అభివృద్ధి సంస్థ (ఎన్‌డబ్ల్యూడీఏ) చీఫ్ ఇంజినీర్‌తో పాటు ఇరు రాష్ట్రాల జలవనరుల శాఖల ఉన్నతాధికారులు ఇందులో సభ్యులుగా ఉంటారు. గతేడాది జులైలో కేంద్ర జల్‌శక్తి మంత్రి సీఆర్ పాటిల్ అధ్యక్షతన జరిగిన అపెక్స్ కౌన్సిల్ సమావేశంలో ఈ కమిటీ ఏర్పాటుకు నిర్ణయం తీసుకున్నారు. ఆ సమావేశంలో ఇరు రాష్ట్రాల ముఖ్యమంత్రులు పాల్గొని చర్చించారు. ఇటీవల డిసెంబర్‌లో తెలంగాణ ప్రభుత్వం తమ ప్రతినిధులను నామినేట్ చేయడంతో కమిటీ ఏర్పాటు ప్రక్రియ వేగవంతమైంది. ఇరు రాష్ట్రాల మధ్య నీటిని సమానంగా పంచడం, పెండింగ్‌లో ఉన్న ప్రాజెక్టులు, కొత్త ప్రతిపాదనలు వంటి కీలక అంశాలపై ఈ కమిటీ సమగ్రంగా అధ్యయనం చేసి, పరిష్కార మార్గాలను సూచిస్తుంది. ఇదే సమయంలో, కృష్ణా జల వివాదాల ట్రైబ్యునల్-2 (కేడబ్ల్యూడీటీ-2) గడువును కూడా కేంద్రం 2026 జులై వరకు పొడిగించింది.

## అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయం: ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావ్




**గన్నవరం,కలంకౌంటర్ :** గన్నవరం నియోజకవర్గ అభివృద్ధి, ప్రజల సంక్షేమమే తన ప్రథమ కర్తవ్యమని ఏపీ ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు స్పష్టం చేశారు. రాజకీయాలు కేవలం ఎన్నికల సమయానికే పరిమితమని, గెలిచిన తర్వాత కేవలం అభివృద్ధిపైనే తన దృష్టి ఉంటుందని ఆయన పేర్కొన్నారు. శుక్రవారం గన్నవరం మండలంలోని కొత్తగూడెం, తెంపల్లె గ్రామాల్లో ఆయన పర్యటించారు. ‹పల్లె పండుగ 2.0› కార్యక్రమంలో భాగంగా రూ.85 లక్షల వ్యయంతో నిర్మించిన రెండు సీసీ రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థలను ఆయన ప్రారంభించారు. అలాగే రూ.1.85 లక్షలతో నిర్మించిన గోకులం షెడ్‌ను ప్రారంభించడంతో పాటు, రూ.10 లక్షల వ్యయంతో నిర్మించనున్న మరో సీసీ రోడ్డుకు శంకుస్థాపన చేశారు.అనంతరం రీ-సర్వే గ్రామ సభలో పాల్గొన్న ఎమ్మెల్యే, రైతులకు ప్రభుత్వ రాజముద్రతో కూడిన కొత్త పట్టా పాస్ పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గత ప్రభుత్వ తీరుపై ఆయన మండిపడ్డారు. ప్రజల సొంత ఆస్తులైన భూములకు సంబంధించిన పాస్ పుస్తకాలపై గత పాలకులు తమ ఫోటోలు వేసుకోవడం ఎంతవరకు ధర్మం? అని ప్రశ్నించారు. ఆస్తి హక్కు పత్రాలపై రాజకీయ నాయకుల బొమ్మలు ఉండకూడదనే ఉద్దేశంతోనే, ప్రస్తుత కూటమి ప్రభుత్వం రాజముద్రతో కూడిన పట్టాలను అందిస్తోందని వివరించారు. ప్రజా సమస్యల పరిష్కారంలో గన్నవరం నియోజకవర్గం రాష్ట్రంలోనే రెండో స్థానంలో ఉందని యార్లగడ్డ తెలిపారు. పాస్ పుస్తకాల పంపిణీ అనంతరం ‹ప్రజా దర్బార్› నిర్వహించి, ప్రజల నుంచి నేరుగా అర్జీలను స్వీకరించారు. బాధితులకు సత్వర న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. అర్హులైన ప్రతి నిరుపేదకు ఇళ్ల స్థలాలు ఇచ్చే బాధ్యతను తానే తీసుకుంటానని, తాను దొంగ పట్టాలు ఇచ్చే వ్యక్తిని కాదని స్పష్టం చేశారు. నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పనపై ప్రత్యేక దృష్టి సారించినట్లు ఎమ్మెల్యే వెల్లడించారు. కొత్త కంపెనీలను నియోజకవర్గానికి తీసుకురావడానికి కృషి చేస్తున్నామని, ఉన్నత విద్య అభ్యసించిన యువతకు స్థానికంగానే ఉద్యోగ అవకాశాలు కల్పించడమే తన లక్ష్యమని ఆయన పేర్కొన్నారు.అసిస్టెంట్ కలెక్టర్ ఫరీన్, గన్నవరం మండల తాసిల్దార్ కే శివయ్య, ఎండిఓ స్వర్ణలత , గన్నవరం ఏఎంసి చైర్మన్ గూడవల్లి నరసింహారావు, ప్రత్యేక అధికారి షాహిద్ బాబు, గన్నవరం మండల టిడిపి అధ్యక్షులు గూడపాటి తులసి మోహన్, మండల టిడిపి ప్రధాన కార్యదర్శి బోడపాటి రవి, తెంపల్లి గ్రామ టిడిపి అధ్యక్షులు మరియు మచిలీపట్నం పార్లమెంట్ టీడీపీ సెక్రటరీ జొన్నలగడ్డ సుధాకర్, కొత్తగూడెం గ్రామ టిడిపి అధ్యక్షులు కొణతం పోతురాజు, టిడిపి నాయకులు చిరుమామిళ్ల సూర్యం, గుజ్జర్లపూడి బాబురావు, మేడేపల్లి రమ, కొసరాజు సాయిరాం, కొండేటి వెంకటేశ్వరరావు, గరిమెళ్ళ నరేంద్ర, బండి భాస్కర్, కాగితాల నాగరాజు, మల్లారెడ్డి కిషోర్, వేమూరి రాంబాబు, నిమ్మకూరి మధు, వీర్ల రాంబాబు, నిమ్మకూరి ప్రతాప్, మాదు ప్రసాద్, వాకా మార్కు, నడ్డీ శివ నాగరాజు, మందపాటి వెంకటేశ్వరరావు, నల్లూరి వెంకటేశ్వరరావు, పోలవరపు శ్రీనివాస్, కంచర్ల సూర్య, వలివేటి కిషోర్, మణిమాల వెంకట శివ అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబు మౌనంగా ఉండడం దారుణం: షర్మిల

● ఉపాధి హామీపై కేంద్రం కుట్ర పన్నుతోందని షర్మిల ఆరోపణ ● సీఎం చంద్రబాబు ఏమీ మాట్లాడడం లేదంటూ తీవ్ర విమర్శలు ● జీ రామ్ జీ చట్టంతో రాష్ట్రంపై రూ.4,500 కోట్ల భారం పడుతుందని వెల్లడి ● మోదీ చేతిలో చంద్రబాబు తోలుబొమ్మలా మారారంటూ ఘాటు వ్యాఖ్యలు ● కొత్త చట్టాన్ని రద్దు చేసేలా కేంద్రంపై ఒత్తిడి తేవాలని కూటమికి డిమాండ్



**అమరావతి, కలంకౌంటర్ :** ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల, ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రభుత్వంపైనా, కేంద్రంలోని ఎన్డీయే సర్కారుపైనా తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంపై (NREGA) కేంద్రం కుట్రలు చేస్తుంటే, సీఎం చంద్రబాబు మౌనంగా ఉండటం దారుణమని ఆమె మండిపడ్డారు. బీజేపీ తెస్తున్న నల్ల చట్టాలకు రాష్ట్ర ప్రభుత్వం చప్పట్లు కొట్టడం అత్యంత సిగ్గుచేటని విమర్శించారు. షర్మిల మాట్లాడుతూ, ‹‹గ్రామీణ ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి ఉపాధి హామీ పథకం ఊతమిచ్చింది. వైఎస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో దేశంలోనే తొలి జాబ్ కార్డును మన రాష్ట్రంలోనే అందించాం. ఈ పథకం ద్వారా ఏటా 80 లక్షల మంది పేదలకు ఉపాధి హక్కుగా మారింది›› అని వెల్లడించారు. దేశంలోనే ఈ పథకాన్ని సమర్థంగా వినియోగించుకుంటున్న రాష్ట్రాల్లో ఏపీ అగ్రస్థానంలో ఉందని తెలిసినా, కేంద్రం ‹జీ రామ్ జీ› పేరుతో కొత్త చట్టం తీసుకొచ్చి దానికి గండి కొడుతోందని ఆరోపించారు. ఈ అక్రమ చట్టంతో రాష్ట్రంపై ఏటా రూ.4,500 కోట్ల భారం పడుతుందని, ఈ నిజాన్ని తెలిసి కూడా చంద్రబాబు ఏమీ మాట్లాడకుండా ఉండడం బాధాకరమన్నారు. ‹‹గోరుచుట్టుపై రోకలి పోటులా ఈ కొత్త చట్టం మారింది. ఇప్పటికే ప్రతినెలా జీతాలు ఇవ్వడానికే అప్పులు చేసే ప్రభుత్వం, ఈ పథకానికి అవసరమైన 40 శాతం నిధులను ఎక్కడి నుంచి తెస్తుంది?›› అని షర్మిల ప్రశ్నించారు. నిరుద్యోగంలో నంబర్ వన్ గా ఉన్న రాష్ట్రంలో ఉపాధికి ఉరి పెడుతుంటే ప్రజలకు ఏం సమాధానం చెబుతారని నిలదీశారు. ‹‹మీరు రాష్ట్రానికి ముఖ్యమంత్రా లేక మోదీ చేతిలో తోలుబొమ్మనా?›› అని చంద్రబాబును ఉద్దేశించి ఆమె ఘాటుగా వ్యాఖ్యానించారు. ఉపాధి హామీ పథకానికి ఊపిరి తీస్తున్న ‹జీ రామ్ జీ› చట్టాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ కేంద్రంపై ఒత్తిడి తీసుకురావాలని కూటమి పార్టీలను ఆమె కోరారు. పాత నరేగా చట్టాన్ని పునరుద్ధరించేలా బేషరతుగా మద్దతు పలకాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో, కూటమి పార్టీల నిర్లక్ష్యాన్ని కాంగ్రెస్ పార్టీ ప్రజల్లో ఎండగడుతుందని షర్మిల హెచ్చరించారు.

## వైసీపీ నాయకుడు జొన్నల మారయ్య జనసేన లోకి

-జనసేన పార్టీ ఇంచార్జ్ బండి రామకృష్ణ




**మచిలీపట్నం,కలంకౌంటర్ :** జనసేన పార్టీ మచిలీపట్నం కార్యాలయంలో బందరు మండలం బుద్దాలపాలెం గ్రామ జనసేన పార్టీ ఇంచార్జ్ పిఎసిఎస్ ఛైర్మన్ కొక్కు లక్ష్మణరావు నాయకత్వంలో స్థానిక వైసిపి నాయకుడు జొన్నాల మారయ్య డీసీఎంఎస్ ఛైర్మన్ మరియు జనసేన ఇంచార్జ్ బండి రామకృష్ణ సమక్షంలో జనసేన పార్టీ లో చేరారు రామకృష్ణ కండువా కప్పి పార్టీలోనికి ఆహ్వానించారు. ఈ సందర్భంగా జొన్నల మారయ్య మాట్లాడుతూ జనసేన ఆశయాలు సిద్ధాంతాలు కూటమి ప్రభుత్వ అభివృద్ధి నచ్చి జనసేన పార్టీలో కి రావడం జరిగిందని అన్నారు . జనసేన ఇంచార్జ్ బండి రామకృష్ణ మాట్లాడుతూ కులమత పార్టీల బేధం లేకుండా కూటమి ప్రభుత్వం ప్రతి గ్రామాన్ని అభివృద్ధి చేస్తుందని మారయ్య రాకతో బుద్దాల పాలెంలో జనసేన పార్టీ మరింత బలపడిందని నియోజవర్గంలో పలుచోట్ల జనసేన పార్టీలో చేరడానికి వైసిపి నాయకులుసిద్ధంగా ఉన్నారని త్వరలోనే పెద్ద ఎత్తున వారిని జనసేన పార్టీలోకి ఆహ్వానిస్తామని తెలిపారు. బుద్దాలపాలెం ఇంచార్జ్ పిఏసిఎస్ ఛైర్మన్ కొక్కు లక్ష్మణ తో కలిసి రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి ప్రభుత్వ అభివృద్ధిని ప్రజల్లోకి తీసుకువెళ్లి కూటమి అభ్యర్థుల విజయానికి కృషి చేయాలని బుద్దాలపాలెం జన సైనికులకు విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో జనసేన నగర అధ్యక్షులు గడ్డం రాజు, బుద్దాలపాలెం మాజీ పి ఎసిఎస్ ఛైర్మన్ వాలిశెట్టి నాగేంద్రం,కొక్కు శ్యామలరావు, కొఠారి వాకలరావు,కొక్కు వెంకటరామయ్య,కొక్కు లక్ష్మణ్ కుమార్ పాల్గొన్నారు.


# అరుణాచలంలో రూమ్స్

Estd.: 2016 ఓం శ్రీ అరుణాచలేశ్వరాయ నమః Regd. No. 56



శ్రీ అరుణాచలేశ్వర స్వామి



ఆర్యవైశ్య వాసవీ నిత్య అన్నదాన సత్రం ట్రస్ట్

SRI ARUNACHALESWARA SWAMY ARYA VYSYA
VASAVI NITHYA ANNADANA SATHRAM TRUST

మా బ్రాంచిలు : తిరుచానూరు, వారణాసి

కొత్త నెం. 19,20 పాత నెం. 32, 33, 9వ స్ట్రీట్,
మరియమ్మకోవెల వీధి, చిన్నమరియమ్మ అలయం ఎదురుగా,
మనలూర్‌పేట రోడ్, తిరువణ్ణామలై - 606603

Office Cell : 9493482811,9363259583,
8297482811, 9704863635

Scan for Location
NEW BUILDING


Printed,Published and owned by Chitta Vasavidevi Printed at Rama Offset Printers, 7th ward, Ponnuru, Guntur District-522 124 Andhra Pradesh and Published at 7th ward, Ayyappa Nagar, Ponnuru-522 124, Guntur District. Andhra Pradesh. Editor : Chitta Vasavidevi. RNI No.APTEL/2016/69464, Phone No.9346935672, kalamcounter@gmail.com